
# శ్రీ మరకత లింగేశ్వర స్వామి దేవస్థానంలో ఆరుద్రోత్సవ మహాన్యాస పూర్వక శత రుద్రాభిషేక కార్యక్రమం

**చేవెళ్ల మార్చ్ 26 ( సమయం న్యూస్) :** శంకరపల్లి మండలం చెందిప్ప గ్రామంలోనీ శ్రీ మరకత లింగేశ్వర స్వామి దేవస్థానం నందు తెలంగాణ వీరశైవ అర్చక పురోహిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరుద్రోత్సవ మహాన్యాస పూర్వక శత రుద్రాభిషేక కార్యక్రమంలో శంకరపల్లి మున్సిపాల్ చైర్మన్ సాత విజయ లక్ష్మి ప్రవీణ్ కుమార్ దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వామివారికి మహాన్యాస పూర్వక శత రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సంఘం నాయకులు, భక్తులు పాల్గొన్నారు. శంకరపల్లి మున్సిపాల్ చైర్మన్ సాత విజయ లక్ష్మి ప్రవీణ్ కుమార్ దంపతులు మాట్లాడుతూ, శ్రీ మరకత లింగేశ్వర స్వామి దేవస్థానం ఒక మహాక్షేత్రమని, ఈ దేవస్థానంలో నిర్వహించే ఆరుద్రోత్సవ మహాన్యాస పూర్వక శత రుద్రాభిషేక కార్యక్రమం అత్యంత విశేషమైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొని, స్వామివారి దర్శనం చేసుకోవడం తమకు సంతోషాన్ని కలిగించిందని చెప్పారు.



# విద్యార్థులకు రోడ్డు భద్రతపై వ్యాసరచన పోటీ

- **నారాయణపేట రూరల్ ఇంచార్జి ఎస్సై గాయత్రి.**

**నారాయణపేట, మార్చి,26(సమయం న్యూస్) :** నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ZPHS జాజాపూర్ స్కూల్లో Arrive Alive మూడో విడత రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలపై వ్యాసరచన పోటీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు చిన్నప్పటినుంచే రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించడం ఎంతో అవసరమని ఎస్సై గాయత్రి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తలు పాటించడం, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవించడం, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ వంటి ముఖ్యమైన రోడ్డు భద్రత నియమాలను వివరించారు. చిన్న వయసులోనే ఈ నియమాలు అలవర్చుకుంటే భవిష్యత్తులో రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గుతాయని వారు పేర్కొన్నారు. వ్యాసరచన పోటీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రోడ్డు భద్రత ప్రాముఖ్యతను తమ మాటల్లో వివరించారు. పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి అవార్డులు ప్రధానం చేశారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, సమాజ భద్రతకు దోహదపడతాయని తెలిపారు. Arrive Alive' కార్యక్రమం



ద్వారా ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించి, సురక్షిత ప్రయాణాన్ని అలవర్చుకోవాలని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలు అటకెక్కాయి గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి

- హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం
- బడ్జెట్లో అసత్యాలు అబద్ధాలు
- బడ్జెట్ కేవలం అంకెలకు మాత్రమే పరిమితం ఆచరణలో శూన్యం
- బడ్జెట్ పేరిట తెలంగాణ రాష్ట్ర ప్రజలకు భారీ మోసం చేసిన కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం.
- రైతు రుణమాఫీ, రైతుబంధు, రైతు బీమా, దళిత బంధు, బీసీ బందు పథకాలు రాం రాం



**సమయం న్యూస్ గజ్వేల్ మార్చి 26 :** 845 రోజులు రేవంత్ రెడ్డి పాలనలో 3 బడ్జెట్లో ప్రవేశపెట్టిన ఏ ఒక్క ప్రాజెక్టును పూర్తి చేయలేదని, ఒక కొత్త నిర్మాణం చేసింది లేదని, తెలంగాణ రాష్ట్ర ప్రజలను నెత్తిమీద రెండున్నర సంవత్సరాల కాలంలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం 3.47 లక్షల కోట్ల అప్పుచేసి ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేయలేదని మండిపడ్డారు,గత 2024-25 సంవత్సరంలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఏ ఒక్క సంక్షేమ పథకానికి అభివృద్ధి కార్యక్రమానికి ఖర్చు చేయలేదని, ఆ బడ్జెట్ కేవలం చదవడానికి, ఆర్భాటాలకు, మాత్రమే ఉపయోగించారని బడ్జెట్ అమలులో పూర్తిగా వైఫల్యం చెందారని మండిపడ్డారు

2500 మహిళలకు ఇవ్వడంలో గుండు సున్నా, తులం బంగారంలో ఇవ్వడంలో గుండు సున్నా, విద్యార్థినిలకు స్కూటీల పంపిణీలో బడ్జెట్లో కేటాయింపులు గుండు సున్నా అన్నారు కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను నడ్డి విడుస్తూ రైతులను దగా చేసిందన్నారురైతులకు ఎకరానికి 15వేల రైతుబంధు ఇవ్వడంలో రేవంత్ రెడ్డి ధోకా చేశారు, కౌలు రైతులకు కూలీలకు ధోక చేశారు, రైతులకు 500 బోనస్ ఇవ్వడంలో ధోక చేశారు. కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం సబండ వర్గాలకు మోసం చేశారు బీసీలకు లక్ష కోట్లు ఇవ్వడంలో మోసం, బీసీలకు కామారెడ్డి డిక్లరేషన్ 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడంలో మోసం, ఎస్సీ లకు ఒక్కరికి 12 లక్షల రూపాయలు ఇవ్వడంలో మోసం, దళిత బందు ఉసే లేదు,ఎస్సీ ఎస్టీలకు 70% నిధులు అమలు లో మోసం, మైనార్టీల సంక్షేమంలో ప్రభుత్వం పూర్తిగా మోసం చేసిందని మండిపడ్డారు. నిరుద్యోగులైన యువతకు 4000 నిరుద్యోగ భృతి అందించడంలో మోసం, లక్షల ఉద్యోగుల కల్పన ఎగవేత, 5 లక్షల విద్య భరోసా కార్డు ఎగవేత చేసిందని మండిపడ్డారు.

**రిటైర్డ్ ఉద్యోగులు, ఉద్యోగులపై పక్ష సాధింపు చర్యలు**

పిఆర్సి అమలు చేయడంలో మోసం, డిఏ లను పెంచలేదు, రిటైర్మెంట్ల బెనిఫిట్ ల ఈ ప్రభుత్వంలో ఓసే లేదు, పాత పెన్షన్ విధానం అమలులో ఉసే లేదు అని మనిపడ్డారు

వృద్ధులకు ఒంటరి మహిళలకు, రెండు వేల పెన్షన్ 4000 చేస్తామని చెప్పి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోసం చేసిందన్నారు

వికలాంగులకు 4000 పెన్షన్ 6000 చేస్తామని చెప్పి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులను మోసం చేస్తున్నారన్నారు,

ఈసారి ప్రవేశపెట్టిన బడ్జెట్ సకల జనులను సంపూర్ణంగా ముంచిందన్నారు, ప్రజల ఆశలపై ఈ బడ్జెట్ నీళ్లు చల్లింది అన్నారు, బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా బోగస్ బడ్జెట్ అన్నారు,

రేవంత్ రెడ్డి పాలనలో ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదని, తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని, తెలంగాణ రాష్ట్ర ప్రజలు, రేవంత్ రెడ్డి పాలనలో విసుకు చెందుతున్నారని, రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని, తెలిపారు కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ చైర్మన్ గంశెట్టి చందన రవీందర్, వైస్ చైర్మన్ పద్మాబాయి నర్సింగరావు, మాజీ చైర్మన్ ఎం సి రాజమౌళి, పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, మాజీ వైస్ చైర్మన్ జాకియోద్దీన్, కౌన్సిలర్లు మామిడి శ్రీధర్, స్వప్న సురేష్, మమతా పోచయ్య, ప్రతాప్ రెడ్డి, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ఉడెం డెం కృష్ణారెడ్డి తదితరులున్నారు

# స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్న హుస్సేన్ పూర్ విద్యార్థులు

- **ముఖ్యఅతిథిగా పాల్గొని బహుమతులు అందజేసిన సర్పంచ్ అంజిలప్ప**

**కొడంగల్ మండలం,మార్చి,26(సమయం న్యూస్)**

కొడంగల్ మండలం లోని హుస్సేన్ పూర్ గ్రామములో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. కలెక్టర్ గా శివతేజ , జిల్లా విద్యాశాఖ అధికారిగా హంసిక , ఎంఈఓ గా శివరాజ్ ప్రధానోపాధ్యాయులుగా అజయ్ కుమార్ , పీఈటి గా నితిన్ కుమార్ సర్పంచ్ గా ధనుష్ కుమార్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ గా శివకుమార్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గా ఆదర్శ్ క్లస్టర్ రిసార్స్ పర్సన్ గా అనిరుద్ ఉపాధ్యాయులుగా



అక్షయ, నవ్యశ్రీ, శృతి, మౌనిక వ్యవహ రించారు. పా ల్గొని బాగా చేసిన వారికి అంజిలప్ప సర్పంచ్ చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇల్లూరి క్రాంతి కుమార్ ఉపాధ్యాయురాలు సంధ్య పాల్గొన్నారు.

# "ఆపరేషన్ ప్రామిస్ ఆఫ్ ది ట్రూత్ -- 4"లో 82వ దాడి విజయవంతం

**ఇరాన్/ హైదరాబాద్ మార్చి26( సమయం న్యూస్).:** ఈ రోజు ఉదయం వేళల్లో "ఆపరేషన్ ప్రామిస్ ఆఫ్ ది ట్రూత్ -- 4"లో భాగంగా 82వ దాడి విజయవంతంగా నిర్వహించబడినట్లు ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ప్రజా సంబంధాల విభాగం వెల్లడించింది. "యా అలీ అక్బర్ ఇమామ్ హుస్సేన్ (అ.స)" అనే కోడ్ నేమ్‌తో చేపట్టిన ఈ దాడిని ఉత్తర సరిహద్దు ప్రాంతాలైన ఈస్ట్ అజర్‌బైజాన్, అర్దబిల్, గిలాన్, మజందరాన్, గోలెస్టాన్ ప్రాంతాల ప్రజలకు అంకితం చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా ముందుగా నిర్ధేశించిన లక్ష్యాలను విజయవంతంగా దాడి చేసినట్లు వెల్లడించారు. ముఖ్యంగా:అరిఫ్జాన్ మరియు అల్-ఖర్జ్ ప్రాంతాల్లో లక్ష్యాలపై దాడులు అమెరికా రక్షణ లాజిస్టిక్స్ కేంద్రం పై దాడిషేఖ్ ఈసా ప్రాంతంలో పేట్రియట్ రాడార్ ధ్వంసంౖా-8 గూఢచారి విమాన హ్యాంగర్ ధ్వంసం అమెరికా మద్దతు ఇంధన ట్యాంకులు నాశనం హీు-9 డ్రోన్ హ్యాంగర్ ధ్వంసంఅల్-సలేమ్ డ్రోన్‌కు సంబంధించిన శాటిలైట్ కమ్యూనికేషన్ వ్యవస్థ ధ్వంసం ఈ దాడులు శక్తివంతమైన డ్రోన్లతో నిర్వహించిన ప్రభావాత్మక ఆపరేషన్‌గా పేర్కొన్నారు. ఇంకా ఈ దాడి కొనసాగుతోందని, తదుపరి ఫలితాలను త్వరలో వెల్లడిస్తామని తెలిపారు. అలాగే, "ప్రతికూల శక్తుల మూలాలను మరింత శక్తివంతంగా లక్ష్యంగా చేసుకుంటాము" అని హెచ్చరిక జారీ చేశారు. మీకు కావాలంటే దీన్ని మరింత చిన్నగా లేదా హెడ్‌లైన్ స్టైల్‌లో కూడా మార్చి ఇవ్వగలను.

# జంట నగరాల్లో డీజిల్ కొరత పెట్రోల్ బంకుల వద్ద తీవ్ర ఇబ్బందులు

**హైదరాబాద్ మార్చి 26( సమయం న్యూస్) :** హైదరాబాద్ జంట నగరాల్లో డీజిల్ కొరత తీవ్రంగా ఉన్నట్లు తెలుస్తోంది. కమాండ్ కంట్రోల్ సెంటర్ కెమెరాల ద్వారా నగరంలోని పలు పెట్రోల్ బంకుల పరిస్థితిని గమనిస్తే వాస్తవ పరిస్థితి స్పష్టమవుతోంది. ఇందిరా పార్క్ పరిసర ప్రాంతాల్లో ఉన్న రెండు పెట్రోల్ బంకుల్లో ఒకటి పూర్తిగా మూసివేయగా, మరొకటి వద్ద భారీ రద్దీ నెలకొంది. డీజిల్ కోసం ప్రభుత్వానికి చెందిన హైడ్రా వాహనాలు కూడా వేచిటి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. తార్నాక ప్రాంతంలో 24 గంటలు సేవలు అందించే పెట్రోల్ బంకుల్లో ఒకటి పూర్తిగా మూసివేయగా, మరొకటి రాత్రి 10.30 గంటలకే సేవలను నిలిపివేసింది. అలాగే ఉస్మానియా యూనివర్సిటీ పరిసర ఆర్ ప్రాంతంలోని మాణిక్యేశ్వరినగర్‌లో ఉన్న ఒక కంపెనీ పెట్రోల్ బంక్ వద్ద డీజిల్ నిల్వలు లేవని వాహనాలను వెనక్కి పంపిస్తున్నట్లు సమాచారం. నగరంలోని వాస్తవ పరిస్థితినిసి ప్రభుత్వం ఇప్పటికీ పూర్తిగా గుర్తించినట్లు కనిపించడం లేదని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మీకు కావాలంటే దీన్ని మరింత కఠినంగా (ప్రభుత్వంపై విమర్శాత్మకంగా) లేదా బ్రేకింగ్ న్యూస్ స్టైల్‌లో కూడా మార్చి ఇస్తాను.





మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో గలప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న సదరం (SADAREM) శిబిరాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ గురువారం సందర్శించారు. సదరం క్యాంపు లో ఏర్పాట్లను ఆయన సమీక్షించారు.

# చేవెళ్ల మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్...



**హైదరాబాద్ మార్చి 26( సమయం న్యూస్). :** ఇటీవల రంజిత్ రెడ్డి గారి తల్లిగారు పరమపదించడంతో, వారి నివాసానికి వెళ్లిన కేటీఆర్ గారు కుటుంబ సభ్యులను పరామర్శించి,సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ దుఃఖ సమయంలో ధైర్యంగా ఉండాలని వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా రంజిత్ రెడ్డి కుటుంబ సభ్యులతో కాసేపు మాట్లాడిన కేటీఆర్, రంజిత్ రెడ్డి తల్లిగారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

# కరీంనగర్‌లో అంగరంగ వైభవంగా సీతారామచంద్రస్వామి కల్యాణ మహోత్సవం ఏర్పాట్లు

**కరీంనగర్ మార్చి26( సమయం న్యూస్) :** తెలుగు రాష్ట్రాల్లో శ్రీరామ నవమి వేడుకలు అంటే వెంటనే భద్రాచలం గుర్తుకొస్తుంది. అక్కడ జరిగే శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణం తరహాలోనే ఈసారి కరీంనగర్‌లోని శ్రీ మహాశక్తి ఆలయం వేదికగా అంగరంగ వైభవంగా సీతారామచంద్రస్వామి కల్యాణ మహోత్సవం నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేశారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో, హంపి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యారణ్యభారతి స్వామీజీ ఆశీస్సులతో ఈ వేడుకలు నిర్వహించబడుతున్నాయి. ఆలయాన్ని పూలతో, విద్యుత్ దీపాలతో అత్యంత సుందరంగా అలంకరించారు. శ్రీరామ నవమి సందర్భంగా ఉదయం 9 గంటల నుండి సీతారామచంద్రస్వామి కల్యాణం ప్రారంభం కానుంది. వేడుకల ప్రతి ఘట్టాన్ని భక్తులకు సులభంగా అర్థమయ్యేలా అర్చకులు వివరిస్తూ నిర్వహించనున్నారు. గాన సేవలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత భక్తిరసపూర్ణంగా తీర్చిదిద్దనున్నారు. భక్తుల సౌకర్యార్థం విశాలమైన పెళ్లి పందిరి, చలువ పందిళ్లు, కూలర్లు, మంచినీరు, మజ్జిగ వంటి సదుపాయాలను కల్పించారు. ఒకేసారి సుమారు 25 వేల మంది భక్తులు వీక్షించేలా ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. వేడుకలకు హాజరయ్యే భక్తులందరికీ అన్నప్రసాదం అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సుమారు 25 వేల మందికి సరిపడా భోజనాలు సిద్ధం చేస్తూ, మూడు రకాల కూరలు, సాంబార్, పెరుగు, స్వీట్లు, పులిహోర వంటి వంటకాలను వడ్డించనున్నారు. భక్తులు ఇబ్బంది పడకుండా ఐదు స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ, కరీంనగర్‌లోని శ్రీ మహాశక్తి ఆలయంలో నిర్వహించే సీతారామచంద్రస్వామి కల్యాణ మహోత్సవానికి భక్తులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. భక్తులందరికీ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. వేడుకలకు హాజరయ్యే ప్రతి ఒక్కరికీ వేదపండితుల ఆశీర్వచనంతో పాటు తలంబ్రాలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

మీల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ లో ఎస్. ఐ గా విధులు నిర్వహిస్తున్న యం సురేష్ ను సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీచేశారు..ఎస్. ఐ వచ్చిన ఆరోపణలు అధికారుల విచారణ లో రుజువు కావడంతో ఎస్. ఐ ను సస్పెండ్ చేయడం జరిగింది.

